# రెండు కోట్లతో రాజీవ్ గాంధీ మహిళా భవన్ శంకుస్థాపన







**రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్**

రామగుండం మండలం, రిపోర్టర్ (శుభోదయం న్యూస్):

అంతర్గాం మండలం ప్రధాన చౌరస్తాలో అధికారులతో మరియు కాంగ్రెస్ పార్టీ నాయకుల తో గౌరవ ఎమ్మెల్యే సతీమణి మనాలి తో కలిసి శాసన సభ్యులు ఎమ్మెల్యే సతీమణి మనాలి ఠాకూర్ తో కలిసి గౌరవ శాసనసభ్యులు ఎం ఎస్ రాజ్ ఠాకూర్ గారు1266 సంఘాలు 13004 మంది మహిళలకు ఇందిర మహిళ శక్తి చీరల పంపిణీ.కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ ధ్యేయం. కాంగ్రెస్ సర్కారులో మహిళామణులకు పెద్దపీట రామగుండం నియోజకవర్గం శాసనసభ్యులు గౌరవ శ్రీ ఎం ఎస్ రాజ్ ఠాకూర్ వారి సతీమణి మనాలి ఠాకూర్ రామగుండం నియోజకవర్గం అంతర్గం మండలం ప్రధాన చౌరస్తా లో మహిళా స్వయం సహాయక సంఘాల మహిళలకు ఇందిరా మహిళా శక్తి,ఈ సందర్భంగా గౌరవ ఎమ్మెల్యే ఎం ఎస్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ మహిళా ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ రాష్ట్ర మహిళలందరూ మా ఆడబిడ్డలే అని కొనియాడారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసే దిశగా గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు వేస్తున్నట్లు గుర్తు చేశారు. భారత దేశ ఉక్కు మహిళగా పేరు గాంచిన శ్రీమతి ఇందిరా గాంధీ ని గుర్తు చేసుకుంటూ స్వయం సహాయక సంఘాల మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ చేయడం జరిగిందని గత ప్రభుత్వం నాసి రకపు చీరలను మహిళలకు అందజేసి వారిని మోసం చేశారని విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ సర్కార్ లో మహిళల గౌరవం కాపాడే విధంగా నాణ్యమైన చీరలను పంపిణీ చేస్తున్నామని అన్నారు. ఆడ బిడ్డలకు చీర సారే ఇచ్చి గౌరవంచుకోవడం తెలంగాణ సాంప్రదాయము కాబట్టి నాణ్యమైన ఇందిరా మహిళా శక్తి చీరలు అందిస్తున్నామని అన్నారు. మహిళలు వృద్ధిలోకి రావాలనే లక్ష్యంతో కాంగ్రెస్ సర్కార్ మహిళల కోసం అనేక రకాల సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని మా ఆడబిడ్డలు సంతోషంగా ఉంటే రాష్ట్రం బాగుంటుందని తెలిపారు. మహిళామణుల వృద్ధికి తోడ్పాటు అందించేందుకు మహిళా శక్తి ద్వారా వడ్డీ లేని రుణాలు, పెట్రోల్ బంక్ స్థాపనలు, బస్సులు అందజేసి వారిని ఆర్థికంగా బలోపేతం చేయడం జరుగుతుందని అన్నారు. మహిళా సమాఖ్య సభ్యులకు పాడి పరిశ్రమలు, మహిళా శక్తి క్యాంటీన్లు, వృత్తి నైపుణ్య శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేస్తూ వ్యాపారంలో మెలకువలు అలవాటు చేస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక మహిళకు ఉచిత బస్సు ప్రయాణం అందిస్తూ వారికి చేదోడు వాదోడుగా నిల బడ్డామని గుర్తు చేశారు. ఆడబిడ్డల చేతిలో డబ్బులు ఉంటే పొదుపు దిశగా ఆలోచిస్తుందని ఇతరులకు అప్పు ఇచ్చే విధంగా ఎదుగుతారని అన్నారు. మహిళలు ఆర్థికంగా బలోపేతం కావడమే గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి లక్ష్యమని అన్నారు. ఇందిరా మహిళా శక్తి చీరలు జిల్లా కలెక్టర్ గారి నేతృత్వంలో మహిళా సమాఖ్యాల ద్వారా ప్రతి మహిళకు చేరుతాయని అన్నారు. మహిళలు ఎవ్వరూ ఆందోళన చెందవద్దని పిలుపునిచ్చారు. ప్రభుత్వం ఆర్థిక సంక్షోభంలో ఉన్నా కూడా ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా ప్రజలు మరియు మహిళా మణులు మన ప్రజా ప్రభుత్వాన్ని ఆదరించాలని కోరారు. మహిళలు ప్రజా ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను అందిపుచ్చుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజా ప్రతి నిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ అను బంధ సంఘాల నాయకులు, మహిళామణులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో డ్రగ్స్ అక్రమ రవాణాను అరికడతాం

**ఎమ్మెల్సీ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి**

ఘట్కేసర్ మండలం, రిపోర్టర్ శ్రీనివాస్ (శుభోదయం న్యూస్):

పోచారం మున్సిపాలిటీ పరిధిలోని నారపల్లిలో నూతనంగా మంజూరు చేసిన కాప్రా ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ శాసనమండలి చీఫ్ విప్ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా డిసిసి అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ మాజీ శాసన సభ్యులు మలిపెద్ది సుధీర్ రెడ్డితో కలిసి ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణలో డ్రగ్స్ మరియు అక్రమ రవాణాను అరికట్టేందుకు ఎక్సైజ్ శాఖను బలోపేతం చేయడం తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని అన్నారు. యువత డ్రగ్స్ కు దూరంగా ఉండాలని, ప్రభుత్వం యువతకు అనేక ఉపాధి అవకాశాలు కల్పిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్ ,ఘట్కేసర్ మున్సిపాలిటీ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య



పోచారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మెట్టు గణేష్ యాదవ్ మాజీ అధ్యక్షులు సింగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి ఉపాధ్యక్షులు బద్రి హేమంత్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఇటిక్యాల కృష్ణారెడ్డి ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎర్ర రాజు మహిళ అధ్యక్షురాలు ఎర్ర మాధవి మాజీ యూత్ కాంగ్రెస్ జిల్లా ఇన్చార్జ్ మల్లికార్జున్ రెడ్డి పోచారం మున్సిపాలిటీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు యుగేందర్ రెడ్డి ,మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వినోద్ రెండోవార్డు అధ్యక్షులు సహదేవ్ గౌడ్ లింగం యాదవ్ కొంతం అంజి రెడ్డి ,నవాబ్ యూసఫ్ సురేష్ నాయక్ లక్ష్మణ్ గౌడ్ ,ప్రభాకర్ గౌడ్, బొక్క ప్రభాకర్ రెడ్డి అంజన్ గౌడ్ శాంత కుమార్ ,నరేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీలతో చేసిన వాగ్దానాలు ఎక్కడ?

**టిఆర్పీ రాష్ట్ర యువ నాయకులు వరిపల్లి అనిల్ కుమార్**

నెల్లికుదురు, (శుభోదయం న్యూస్):

తెలంగాణలోకి అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీ వర్గాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన హామీలన్నీ అమలు దిశగా కదలకపోవడంతో విస్తృతంగా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. "అధికారంలోకి వచ్చాక ఆరు నెలల్లో కుల గణన పూర్తి చేసి బీసీ రిజర్వేషన్లు పెంచుతాం" అని కాంగ్రెస్ హామీ ఇచ్చినా, ఆ ప్రక్రియ ఇంకా పూర్తి కాలేదు. ప్రస్తుత 23% బీసీ రిజర్వేషన్లను 42%కి పెంచుతామని గట్టిగా చెప్పిన ప్రభుత్వం, ఇప్పటికీ ఆ వాగ్దానాన్ని అమలు చేయలేదు.అలాగే బీసీ సంక్షేమం పేరుతో ఏటా ?20,000 కోట్లు, ఐదేళ్లలో లక్ష కోట్ల అభివృద్ధి నిధులు కేటాయిస్తామని చెప్పిన కాంగ్రెస్ మరియు బీసీ సబ్ ప్లాన్‌కు చట్టబద్ధత ఇవ్వడం కూడా చేయకపోవడం తీవ్ర అసంతృప్తికి దారి తీసింది. ఈ నేపథ్యంలో టి.ఆర్.పి రాష్ట్ర యువ నాయకుడు వరిపల్లి అనిల్ కుమార్ మాట్లాడుతూ, "బీసీల కోసం ఇచ్చిన ప్రతి హామీ కూడా ఇప్పటికీ అమలు కాకపోవడం చాలా విచారం. రిజర్వేషన్ల నుంచి సంక్షేమ పథకాల వరకూ మాటలు ఎక్కువ, పనులు మాత్రం లేవు. బీసీలను పూర్తిగా మోసం చేసే విధానాన్ని కాంగ్రెస్ అవలంబించింది" అని తీవ్రంగా విమర్శించారు.గొల్లకురుమలకు రెండో దశ గొర్రెల పంపిణీ 100 రోజుల్లో చేస్తామని ఇచ్చిన హామీ కూడా అమల్లోకి రాకపోవడం పశుసంవర్ధక వర్గాలను తీవ్రంగా నిరాశపర్చింది. చేనేత కార్మికులకు పవర్ లూమ్స్‌పై 90% సబ్సిడీ, సిరిసిల్ల నారాయణపేట భువనగిరి మెగా క్లస్టర్లు వంటి హామీలూ కాగితాలపైనే ఉన్నాయి అని మున్నూరు కాపుల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని చెప్పిన మాట కూడా నిలబడలేదు. అదే విధంగా బీసీ యువతకు వడ్డీలేని ?10 లక్షల రుణాలు, పూచీకత్తు రహిత విద్య



వ్యాపార సహాయం, పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి కీలక హామీలు కూడా అమలులోకి రాకపోయాయి. ప్రతి మండలంలో బీసీ గురుకులాలు, డిగ్రీ కళాశాలలు ఏర్పాటయ్యే సూచనలు కూడా కనిపించడం లేదు.కాంగ్రెస్ పరిపాలన బీసీల నమ్మకాన్ని తీవ్రంగా దెబ్బతీస్తోందని తెలిపారు, ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని బీసీ వర్గాలు డిమాండ్ చేస్తున్నామని ఒకవేళ అమలు చేయకపోతే త్వరలో జరగాబోయే సర్పంచ్ ఎన్నికల్లో బీసీల ప్రభావం ఉంటుంది అని అనిల్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

## యూత్ ఐట్ ఎస్ డి జి వాక్ 2047 గ్రాండ్ సక్సెస్ మీట్

హైదరాబాద్, (శుభోదయం న్యూస్):




యూత్ ఐట్ ఎస్ డి జి వాక్ 2047 గ్రాండ్ సక్సెస్ మీట్ హైదరాబాద్‌లోని జేఎన్‌టీయూహెచ్ యూ జి సి ఆడిటోరియంలో విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో, నవంబర్ 1న హైదరాబాద్ నెక్లెస్ రోడ్‌పై నిర్వహించిన యూత్ ఐట్ ఎస్ డి జి వాక్ 2047 లో పాల్గొన్న అన్ని విద్యాసంస్థలకు "ఇన్స్టిట్యూషన్ పార్టిసిపేషన్ సర్టిఫికెట్" ఇచ్చి సత్కారంగా ప్రదానం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జేఎన్‌టీయూహెచ్ వీసీ మరియు టి జి సి హెచ్ ఈ చైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకిష్ట రెడ్డి గారు, యువతలో "సస్టైనబుల్ డెవలప్‌మెంట్ గోల్స్"పై అవగాహన పెంపొందించడంలో విద్యాసంస్థలు చేసిన పాత్రను అభినందిస్తూ సర్టిఫికేట్లను అందజేశారు. రిసెర్చ్ హైట్స్ వ్యవస్థాపకులు శ్రీ నాగేంద్రనాథ్ గారూ కార్యక్రమంలో పాల్గొని, విద్యాసంస్థల ఎస్ డి జి అవగాహన కార్యక్రమాల్లోని సహకారాన్ని ప్రశంసించారు.ఈ కార్యక్రమానికి పాల్గొన్న అన్ని విద్యాసంస్థల ప్రతినిధులు హాజరై తమ సర్టిఫికేట్లను స్వీకరించారు. సీబీఐటీ తరపున, ఎన్ ఎస్ ఎస్ ఫ్యాకల్టీ కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీధర్ గారు సంస్థ తరపున అప్రీసియేషన్ సర్టిఫికెట్ ను అందుకున్నారు.

## కొండాపురం గ్రామం లో ఇందిరమ్మ చీరల పంపిణీ చేసిన నాయకులు!

గద్వాల్ జిల్లా, ప్రతినిధి -రమేష్(శుభోదయం న్యూస్):



జోగులాంబ గద్వాల్ నియోజకవర్గంలోని కేటి దొడ్డి మండల పరిధిలోని కొండాపురం గ్రామంలో సోమవారం ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యార్డ్ మార్కెట్ చైర్మన్ కుర్వ హనుమంతు నాయుడు కేటి దొడ్డి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హాజరై ఇందిరమ్మ చీరల పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ : మహిళలకు పెద్దపీట వేసిన ప్రభుత్వం ఏదైనా ఉంది అంటే అది కేవలం కాంగ్రెస్ మాత్రమే అని మహిళలకు ఎన్నో విధాలుగా ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో కేటి దొడ్డి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గ్రామ మహిళా సంఘాల అధ్యక్షులు కొండాపురం గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## చెన్నూరు పోలీస్ స్టేషన్ కు భారీ కేట్లు అందజేసిన క్రెడిట్ ఆక్సిస్ ఇండియా ఫౌండేషన్

చెన్నూరు, (శుభోదయం న్యూస్):




క్రెడిట్ ఆక్సిస్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో చెన్నూర్ పోలీస్ స్టేషన్ కు 10 ఐరన్ భారీ కేట్లను స్థానిక సీఐ ఎస్సై సమక్షంలో అందజేయడం జరిగింది మా కంపెనీ 18 రాష్ట్రాల్లో విస్తరించి 2061 బ్రాంచీల పరిధిలో సి ఎస్ ఆర్ నిర్వహిస్తున్నామని అందులో భాగంగా మంచిర్యాల జిల్లాలో వివిధ ప్రాంతాల్లో సి ఎస్ ఆర్ సోషల్ రెస్పాన్సిబిలిటీ లో భాగంగా ప్రజా అవసరాలకు ఉపయోగపడేలా ప్రతి ఒక్కరు ఆలోచన సాగించాలని కోరారు ఈ కార్యక్రమంలో క్రెడిట్ యాక్సిస్ ఇండియా ఫౌండేషన్ డివిజనల్ మేనేజర్ రెల్ల చంద్రశేఖర్ షేక్ అరిపుల్లా లైజనింగ్ ఆఫీసర్ ఏరియా మేనేజర్ పోకల నరసింహారావు చెన్నూర్ బ్రాంచ్ మేనేజర్ ఎస్. నాగరాజు తో పాటు బ్రాంచ్ సిబ్బంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ముద్దం మల్లికార్జున్ యాదవ్ పుట్టినరోజు వేడుకలు

**శాంతినికేతన్ కాలనీ ప్రతినిధుల ఆధ్వర్యంలో కేక్ కటింగ్**

తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్(శుభోదయం న్యూస్):



ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్, తనయుడు ముద్దం మల్లికార్జున్ యాదవ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. బోయిన్ పల్లి కళ్యాణి థియేటర్ సమీపంలో గుంటుకు శ్రీనివాస్ యాదవ్ యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి కేక్ కటింగ్ కార్యక్రమానికి హాజరై అనంతరం తన పుట్టినరోజు పురస్కరించుకొని కాలనీలో వివిధ ప్రాంతాల్లో కేక్ కటింగ్ చేసినందుకు ఆనందంగా ఉందని తన పుట్టినరోజు వేడుకలను ఎంతో ఘనంగా తన అభిమానులు నిర్వహించి నందుకు, ముద్దం మల్లికార్జున్ యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శాంతినికేతన్ కాలనీకి చెందిన బిట్టు యాదవ్, పిట్ల రాజు ముదిరాజ్, లికేష్ యాదవ్, భాస్కర్, రాంపతీ, మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.

